ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
25-07-2024
గురువారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 327 | పేజీలు : 8 | వెల : 4



## నేపాల్ లో విమానం ప్రమాదం

» సిబ్బందితోపాటు 19మంది మృతి

**జయభేరి, ఖాట్మండు, జూలై 24:**

నేపాల్ లో విమాన ప్రమాదం జరిగింది. బుధవారం రాజధాని ఖాట్మండు విమానాశ్రయం నుంచి టేకాఫ్‌కు ప్రయత్నిస్తుండగా విమానం రన్‌వే నుంచి జారిపడి కుప్పకూలింది. దీంతో సిబ్బందితోపాటు విమానంలో ఉన్న 19 మంది ప్రయాణికులు మృతి చెందారు. విమానంలో కొంతమంది సాంకేతిక సిబ్బంది ఉన్నారని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం (TIA) సమాచార అధికారి జ్ఞానేంద్ర భుల్ హిమాలయన్ వెల్లడించారు.విమానం కుప్పకూలిన తర్వాత మంటలు చెలరేగి దగ్ధమైంది. విమానం నుంచి పొగలు రావడంతో అగ్నిమాపక సిబ్బంది, భద్రతా సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కాగా.. దేశీయ శౌర్య విమానయాన సంస్థకు చెందిన ఈ విమానం నేపాలీ రాజధాని నుంచి రిసార్ట్ పట్టణం పోఖారాకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## అమరావతికి అప్పుగా రూ.15 వేల కోట్లు

» నామమాత్రపు వడ్డీకే..!

**జయభేరి, అమరావతి :**

కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లను వరల్డ్ బ్యాంకు నుంచి రుణంగా ఇప్పిస్తామని చెప్పింది. ప్రపంచబ్యాంకు వంటి సంస్థలు ఇచ్చే రుణంపై వడ్డీ నామమాత్రంగా ఉంటుంది. రుణం చెల్లింపుకు ఇచ్చే గడువు కూడా ఎక్కువగా ఉంటుంది. సీఎం చంద్రబాబు చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం ఆ నిధుల్ని అప్పు రూపంలో ఇస్తున్నా. వాటిని తీర్చాల్సింది 30 ఏళ్ల తర్వాతే కాబట్టి అది భారం కాదు. ఆ రుణాలకు హామీ కూడా కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది.



## కస్టమ్ డ్యూటీ 10 నుంచి 6 శాతానికి తగ్గింపు

» ఏకంగా తగ్గిన బంగారం ధర

**జయభేరి, హైదరాబాద్, జూలై 24:**

బంగారం, వెండి కొనాలనుకునే వారి బడ్జెట్‌లో తీపి కబురు వినిపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్ డ్యూటీని 4 శాతం తగ్గించారు. అంటే బంగారం, వెండిపై ప్రస్తుతం ఉన్న ప్రాథమిక కస్టమ్ డ్యూటీని 10 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. అలాగే ప్లాటినంపై కస్టమ్ డ్యూటీని 6.4 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. బడ్జెట్ ప్రకటన తర్వాత బంగారం ధర రూ.4000 తగ్గింది. వెండి ధర రూ. 3,000 పైగా తగ్గింది. ప్రకటన తర్వాత ఎంసిఎక్స్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.2036 తగ్గి రూ.70,682కి చేరుకుంది. అదే సమయంలో కిలో వెండి ఈ కాలంలో రూ. 3,000 తగ్గి రూ. 86,000 స్థాయికి చేరుకుంది.

**హైదరాబాద్‌లో రూ.4వేలు తగ్గిన బంగారం ధర**

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం (24 క్యారెట్) ధర రూ.4వేలు తగ్గి రూ.70,860కి పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా 24 క్యారెట్ల బంగారం ధర రూ.4వేలు తగ్గి రూ.71,010కు చేరుకుంది. అయితే శనివారం బులియన్ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 75,550 వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బలపడుతున్న ట్రెండ్, స్థానిక నగల వ్యాపారుల నుంచి డిమాండ్ కారణంగా గత వారం బంగారం ధరలు పెరిగాయి. జూలై 18 నుంచి గత నాలుగు సెషన్లలో వెండి కిలోకు రూ.3,400 తగ్గింది. జూలై 18న కిలో రూ.400 తగ్గి రూ.94,000 వద్ద ముగిసింది.



# తెలంగాణకు నిజంగా అన్యాయమే జరిగిందా..?

## ఇండస్ట్రియల్ కారిడార్ 210 కిలోమీటర్లు వెనుకబడిన జిల్లాలకు సాయం

**జయభేరి, హైదరాబాద్, జూలై 24:**

కేంద్ర ప్రభుత్వం 202425 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ఎన్నికల కారణంగా ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఇప్పుడు పూర్తి స్థాయి పద్దును నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారు. సహజంగానే బడ్జెట్ ప్రకటన తర్వాత తమకు అన్యాయం జరిగిందని రాష్ట్రాలు గళమెత్తుతూ ఉంటాయి. కేటాయింపులు చేయలేదని విమర్శలు చేస్తూ ఉంటాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఎలాంటి విమర్శలు రావు కానీ.. ఇతర పార్టీలు అధికారంలో ఉన్న చోట మాత్రం తప్పనిసరిగా ఇలాంటి విమర్శలు వస్తాయి. ఈ సారి ఏపీకి కొన్ని నిధులు ప్రత్యేకంగా ప్రకటించడం వల్ల.. ఆ రాష్ట్రం నుంచి పెద్దగా విమర్శలు లేవు. కానీ తెలంగాణ నుంచి సెగలు వస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడి బీజేపీపై విమర్శలు గుప్పిస్తున్నాయి. తెలంగాణకు జీరో అంటూ చేస్తున్న ప్రచారం.. ఏమీ ఇవ్వలేదంటూ చేస్తున్న ఆరోపణలు సాంకేతికంగా పూర్తి స్థాయిలో అవాస్తవం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ పూర్తిగా దేశం కోసం. అంటే అన్ని అన్ని రాష్ట్రాలకూ కేటాయించే నిధుల సమాహారమే కేంద్ర బడ్జెట్. రాష్ట్రాలను రాష్ట్రాలను రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలిస్తాయి. అన్ని రాష్ట్రాలను సమైక్యంగా కేంద్రం పరిపాలిస్తుంది. కేంద్రానికి

...మిగతాది 3 లో




## జగన్ ధర్నా

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 24:**

ఆంధ్రప్రదేశ్‌లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి. ఏపీలో కొన్ని రోజుల నుంచి ప్రత్యర్థులను టార్గెట్ చేసుకొని విధ్వంసానికి ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపిస్తూ ఢిల్లీ ధర్నా చేపట్టారు. జంతర్ మంతర్ వద్ద చేపట్టే ధర్నాకు ముందు మీడియాతో జగన్ మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం చేస్తున్న విధ్వంసాన్ని కళ్లారా చూడాలంటూ రిక్వస్ట్ చేశారు. ప్రత్యర్థులను పూర్తిగా నాశనం చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పాలన సాగుతోందని ఆరోపించారు జగన్ మోహన్ రెడ్డి. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన 45 రోజుల్లోనే 35కుపైగా హత్యలు జరిగాయని... వెయ్యికిపైగా అక్రమ కేసులు నమోదు అయ్యాయని మీడియాకు

...మిగతాది 2 లో

## 4 రాష్ట్రాల్లో వైరస్



**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 24:**

నిఫా, జికా, చాందీపురా ప్రాణాంతక వైరస్‌లు భారత్‌ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అటు ఉత్తర భారతదేశంలో గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలు చాందీపురా వైరస్‌తో సతమతమవుతుంటే, మహారాష్ట్రలో జికా వైరస్ విజృంభిస్తోంది. వీటికి తోడు కేరళలో నిఫా వైరస్ జోరు పెంచింది. మొత్తానికి 3 ప్రాణాంతక వైరస్‌లు 4 రాష్ట్రాలను వణికిస్తున్నాయి. తాగాగా గుజరాత్‌లో 50మంది చాందీపురా వైరస్ బారిన పడితే..వారిలో 16 మంది మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. గుజరాత్‌లో రోజు రోజుకూ చాందీపురా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. దాని పొరుగున ఉన్న మహారాష్ట్ర 2021 నుంచి అత్యధిక సంఖ్యలో జికా వైరస్ కేసులతో పోరాడుతోంది. మరోవైపు కేరళ రాష్ట్రంలో మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు నిఫా వైరస్ సోకి మరణించడంతో కేరళ ప్రభుత్వం వైరస్ నివారణ చర్యలను వేగవంతం చేస్తోంది.

...మిగతాది 2 లో



## సీఎం, డిప్యూటీ సీఎం మధ్య గ్యాప్..?

**జయభేరి, హైదరాబాద్, జూలై 24:**

తెలంగాణ ఆర్థిక శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు అధికారాల్లో కోత విధించడం రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా పనిచేసిన రామకృష్ణారావు... ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్‌లోనూ అదే హోదాలో కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో

...మిగతాది 2 లో

## మేనేజ్‌మెంట్ కోటా వర్సెస్ పేమెంట్ కోటా

2 లో

## 'జంతర్ మంతర్' వద్ద దీక్ష చేయడానికి సిద్ధం

» ప్రతిపక్ష నేతగా కెసిఆర్ కూడా రమ్మనండి

» తెలంగాణకు నిధులు తెచ్చుడో.. సచ్చుడో తేల్చుకుందాం': రేవంత్ రెడ్డి



**జయభేరి, హైదరాబాద్, జూలై 24:**

రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్ఏలు హరీశ్ రావు, కెటిఆర్ డిమాండ్ చేయడంపై సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్పందించారు. ఢిల్లీలోని 'జంతర్ మంతర్' వద్ద దీక్ష చేయడానికి సిద్ధం అన్నారు. అయితే ప్రతిపక్ష నేతగా కెసిఆర్ కూడా రావాలన్నారు. మీరే తేదీని కూడా డిసైడ్ చేయండన్నారు. 'తెలంగాణకు నిధులు తెచ్చుడో..సచ్చుడో తేల్చుకుందాం' అంటూ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై జరిగిన చర్చలో అధికార, ప్రతిపక్ష నేతలు సూటిపోటీ మాటలనుకున్నారు. దాంతో సభ వేడెక్కినంత పనయింది. ఆంధ్ర సిఎం చంద్రబాబు నాయుడు సైలంట్ గా కావలసింది రాబట్టుకున్న నేర్పు ఇక్కడ కనబడడం లేదు.

## లిక్కర్ స్కాంపై సీఐడీ విచారణ



**జయభేరి, విజయవాడ, జూలై 24:**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చంద్రబాబు సంచలన ప్రకటన చేశారు. జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం పై సీఐడీ విచారణకు ఆదేశించారు. ఐదేళ్ల కాలంలో అతిపెద్ద స్కాం జరిగిందని సీఐడీ లేదా సీబీఐతో విచారణ జరిపించాలని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అసెంబ్లీలో కారు. దీనిపై స్పందించిన చంద్రబాబు సీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లుగా ప్రకటించారు. ఏపీలో భయంకరమైన లిక్కర్ స్కాం జరిగిందని ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల నగదు అమ్మకాలు జరిగాయన్నారు. మద్యం విషయంలో లోతైన దర్యాప్తు జరగాల్సి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. మద్యం విషయంలో శ్వేతపత్రంలో ప్రకటించిన దాని కంటే ఎక్కువ నష్టం జరిగిందని జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రూ. 18వేల కోట్లకుపైగా నష్టం జరిగిందని ఆయన తేల్చారు. వేలు లంచం తీసుకున్న సాధారణ ఉద్యోగుల్ని శిక్షించగలుగుతున్నామని.. కానీ వేల కోట్ల దోపిడీకి పాల్పడుతున్న వారిని మాత్రం శిక్షించలేకపోతున్నామన్నారు.

## ప్రభుత్వ భూమిలో యదేచ్ఛగా మట్టి తవ్వకాలు

» ప్రభుత్వ భూమిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

» కాసులు కురిపిస్తున్న మట్టి దందా

» పట్టించుకోని రెవెన్యూ అధికారులు



...మిగతాది 2 లో

జనరల్ న్యూస్
jayabheridaily.com
ప్రభాత జయభేరి

▸▸ మొదటిపేజీ తరువాయి

## జగన్ ధర్నా

వివరించారు. వందల ఇళ్లు, ప్రభుత్వం, ప్రైవేటు ఆస్తులను కూడా ధ్వంసం చేశారని విమర్శించారు. తమకు ఓటు వేయలేదని, తమకు ప్రత్యర్థులుగా ఉన్నారన్న ఒకే ఒక్క కారణంతో ఇదంతా చేస్తున్నారని అభిప్రాయపడ్డారు జగన్. ఆంధ్రప్రదేశ్‌లో అసలు ప్రజాస్వామ్యమే లేదన్న జగన్ మోహన్ రెడ్డి తాము అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడలేదని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో దాడులు, దౌర్జన్యాలు జరగలేదని వివరించారు. 45రోజుల్లోనే ఏపీ ప్రభుత్వం చేపట్టిన దుశ్చర్యలను కళ్లకు కట్టినట్టు ఫొటోగ్యాలరీ రూపంలో తీసుకొచ్చామని అన్నింటినీ పరిశీలించి ఏపీలో ఏం జరుగుతుందో అంచనాకు రావాలని అభ్యర్థించారు. ఎన్నికల ముందు రెడ్ బుక్ చూపిస్తూ అందర్నీ బెదిరించిన లోకేష్ ఇప్పుడు ప్రభుత్వం భాగమై ఉన్నారని గుర్తు చేశారు. లోకేష్ చెప్పినట్టుగానే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతీకార దాడులు జరుగుతున్నాయన్నారు జగన్. రెడ్ బుగ్ పేరుతో పెద్ద పెద్ద హోర్డింగ్స్ పెట్టి మరీ జనాలను బెదిరిస్తున్నారని అన్నారు. పోలీసు అధికారులు పూర్తిగా పట్టించుకోవడం లేదని అసలు రాష్ట్రంలో శాంతి భద్రతలే పూర్తిగా అదుపు తప్పాయని అన్నారు జగన్. అందుకే ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేశారు.ఇప్పుడు చంద్రబాబు తీసుకొచ్చిన సంప్రదాయం మంచిదికాదన్నారు జగన్. ఇప్పుడు ఆయన అధికారంలో ఉండొచ్చని రేపు తాము రావచ్చని అప్పుడు తాము కూడా ఇలాంటివి ప్రోత్సహిస్తే పరిస్థితి ఏంటో గుర్తు చేసుకోవాలని జగన్ హెచ్చరించారు.ఏపీలో జరుగుతున్న పరిణామాలపై ఢిల్లీలో ధర్నా చేస్తున్న జగన్‌కు ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ మద్దతు ప్రకటించారు. ఏపీలో జరుగుతున్న దాడులను అఖిలేష్‌కు జగన్ వీడియో రూపంలో వివరించారు. అనంతరం మాట్లాడిన అఖిలేష్... అధికారంలోకి ఎవరు వచ్చినా ప్రత్యర్థులపై దాడులు చేయడం సరికాదన్నారు. అధికారంలో ఉన్న వాళ్లు శాంతియుతంగా ఉండాలని సూచించారు. ఒకరు ఇవాళ అధికారంలో ఉంటే రేపు మరొకరు అధికారంలో ఉంటారని గుర్తు చేశారు. ప్రాణాలు తీయడం, హత్యలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో కూడా బుల్డోజర్ సంస్కృతి నడుస్తోందని... ఎక్కడైనా ఇది మంచి పద్ధతి కాదన్నారు అఖిలేష్.

## 4 రాష్ట్రాల్లో వైరస్

ఇది అంటువ్యాధి కావడంతో వైరస్ విస్తరించకుండా కేరళ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది.మహారాష్ట్రలో 2021 నుండి జికా వైరస్ కేసులు నమోదవుతున్నాయి. తాజాగా జూలై 19 నాటికి అత్యధికంగా 38 జికా ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయి. పూణే జిల్లాలో 28 కేసులు నమోదవ్వగా.. కేరళలో కూడా పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. ఇటు కర్ణాటకలో జికా వైరస్ కారణంగా మరణం సంభవించింది. గర్భిణీ స్త్రీలు మరియు వారికి పుట్టబోయే పిల్లలకు తీవ్రమైన ప్రమాదాలకు ప్రసిద్ధి చెందిన జికా వైరస్ కేరళ, కర్ణాటకలో మొదట బయటపడింది,కనుగొనబడింది. ఈ వైరస్‌ల యొక్క వేగవంతమైన వ్యాప్తి భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. జికా వైరస్ ప్రధానంగా దోమ కాటు ద్వారా, అలాగే రక్తమార్పిడి, లైంగిక సంపర్కం, తల్లి పాలివ్వడం ద్వారా వ్యాపిస్తుంది, ఈ వైరస్ దేశవ్యాప్తంగా ఆందోళనను రేకెత్తిస్తోంది.నిఫా వైరస్ సోకి మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు మృతి చెందడంతో కేరళలో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపా వైరస్ (NiV)ని జూనోటిక్ వైరస్ అని వర్ణించింది, అంటే ఇది జంతువుల నుండి మనుషులకు సంక్రమిస్తుంది. ఇది కలుషితమైన ఆహారం లేదా ప్రత్యక్షంగా వ్యక్తినుంచివ్యక్తి పరిచయం ద్వారా కూడా వ్యాపిస్తుంది. పండ్ల గబ్బిలాలు వైరస్ యొక్క సాధారణ వాహకాలు, గబ్బిలాల లాలాజలం లేదా మూత్రం ద్వారా కలుషితమైన పండ్లను తినడం ద్వారా మానవులకు నిఫా వైరస్ సోకుతుంది. ప్రస్తుతం కేరళ ప్రభుత్వ నివేదిక ప్రకారం మరణించిన బాలుడి ప్రాథమిక సంప్రదింపు జాబితాలో 350 మంది ఉన్నారు, 100 మంది హైరిస్క్‌గా వర్గీకరించబడ్డారు. అదనంగా, పశు సంవర్ధక శాఖ వైరస్ కోసం పందులతో సహా జంతువులను పరీక్షిస్తోంది. మలప్పురానికి చెందిన 68 ఏళ్ల వ్యక్తి, నిఫా వైరస్ లాంటి లక్షణాలతో మరణించిన బాలుడితో సంబంధం లేని పరిస్థితిలో కోజికోడ్ మెడికల్ కాలేజీలో చేరాడు.మహారాష్ట్రలోని ఓ గ్రామం పేరుతో చాందీపురా వైరస్‌కి ఆపేరు వచ్చింది. 1965లో ఈ వైరస్ బయటపడింది. ఈ వైరస్‌కి రాబిస్‌కు కారణమయ్యే వైరస్‌లతో దగ్గరి సంబంధం ఉంది. చాందీపురా వైరస్ ప్రభావం ప్రచారంపై ప్రజలకు అవగాహన చాలా తక్కువగా ఉంది. ఇది తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తుంది, ముఖ్యంగా పిల్లలకు అధిక జ్వరం, మూర్ఛలు, అతిసారం, వాంతులు అకస్మాత్తుగా ప్రారంభమవుతాయి. తీవ్రమైన సందర్భాల్లో చాందీపురా వైరస్ సంక్రమణ కోమాతో పాటు మరణానికి దారితీస్తుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రకారం, ఎన్సెఫాలిటిస్, మెదడు వాపు సోకిన వారిలో మరణానికి ఈ వైరస్ ప్రధాన కారణంగా తెలుస్తోంది. గుజరాత్ ప్రస్తుతం చాందీపురా వైరస్ వ్యాప్తిని ఎదుర్కొంటోంది. వైరస్ సోకిన సాండ్‌ఫ్లైస్ లేదా డ్రైన్‌ఫ్లైస్ నుంచి కాటు ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా చాందీపురా 50 కేసులు నమోదైతే వారిలో 16 మంది మరణించారు. వైరస్‌ని ఎదుర్కోవడానికి అక్కడి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రభావిత జిల్లాల్లో మలాథియాన్ పౌడర్‌ను పిచికారీ చేస్తున్నారు. జ్వరసంబంధమైన కేసులకు ఇంటెన్సివ్ చికిత్స అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు నర్సులతో పాటు ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు వంటి అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం, చందీపురా వైరస్‌కు నిర్దిష్ట యాంటీవైరల్ చికిత్స లేదు, కాబట్టి రోగలక్షణ నిర్వహణపై దృష్టి సారించడంతో పాటు సంక్లిష్టతలను నివారించడంలో సహాయక సంరక్షణ అవసరం.హైదరాబాద్‌లో నార్వాక్ వైరస్ విజృంభిస్తోంది. గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి నార్వాక్ బాధితులు క్యూ కడుతున్నారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే... ఆస్పత్రిలో చేర్పించి వైద్యులు. చికిత్స అందిస్తున్నారు. మరీ ముఖ్యంగా చిన్నారుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం, కలుషిత ఆహారం, కలుషిత నీళ్లు తీసుకోవడం వల్ల ఈ వైరస్ ప్రబలుతుందని వైద్యులు అంటున్నారు . తీవ్రమైన డీహైడ్రేషన్, నిస్సత్తువ, ఏం తినలేని పరిస్థితి ఉంటే మాత్రమే ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలని చెబుతున్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎం మధ్య గ్యాప్..?

కీలక శాఖల్లో పనిచేసిన అధికారులను ప్రాధాన్యం లేని ఇతర శాఖలకు బదిలీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి.. పదేళ్లుగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన చేసిన అరుదైన రికార్డు ఉన్న రామకృష్ణారావును మాత్రం కదపలేదు. అయితే ఇదే విషయంపై సచివాలయ వర్గాల్లో ఎప్పుడూ చర్చ జరుగుతూ ఉండేది.అయితే రామకృష్ణారావును బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావించినా, డిప్యూటీ సీఎం కమ్ ఫైనాన్స్ మినిస్టర్ భట్టి విక్రమార్క వద్దని చెప్పారని తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు, ఇతర ఆర్థిక అంశాలపై రామకృష్ణారావుకు అవగాహన ఉందని, అవన్నీ క్లియరయ్యే వరకు ఆయననే ఆర్థిక శాఖ సెక్రెటరీగా కొనసాగించాలని భట్టి కోరినట్లు సమాచారం. దీంతో కొన్నాళ్లు సైలెంట్ గా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇప్పుడు రామకృష్ణారావు అధికారాలకు కత్తెర వేసినట్లు చెబుతున్నారు. ఆర్థిక శాఖ పరిధిలోని 9 విభాగాలను ఒక సీనియర్ అధికారికి, మరో 13 విభాగాలను మరో సీనియర్ అధికారికి కట్టబెడుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహణలో పెను మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడంతో రామకృష్ణారావు అధికారాల్లో కోత విధించినట్లు తెలుస్తోంది. అయితే పని భారం పెరిగిపోవడం వల్లే రామకృష్ణారావు అధికారాల్లో కోత విధించినట్లు చెబుతోంది ప్రభుత్వం. దీంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొంత సీరియస్ అయ్యారని అంటున్నారు. తను బదిలీ చేయొద్దన్న అధికారి రామకృష్ణారావు అధికారాల్లో కోత పెట్టడమేంటని డిప్యూటీ సీఎం భట్టి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఐతే ఇందుకు సంబంధించిన కారణాలను సీఎం రేవంత్ రెడ్డి తరపున సీఎస్ శాంతికుమారి వివరించారని అంటున్నారు.గత కొంత కాలంగా ఆర్థిక శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ మధ్యనే రామకృష్ణారావుకు గుండె ఆపరేషన్ జరిగింది. ఈ క్రమంలోనే పని ఒత్తిడి తగ్గించడంలో భాగంగా కొన్ని విభాగాలను సీనియర్ అధికారులు సందీప్ కుమార్ సుల్తానీయా, కృష్ణ భాస్కర్‌కు అప్పగించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారట సీఎస్ శాంతి కుమారి. అయినప్పటికీ రామకృష్ణారావు వ్యవహారంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై భట్టి కొంత సీరియస్‌గా ఉన్నారని సచివాలయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# మేనేజ్‌మెంట్ కోటా వర్సెస్ పేమెంట్ కోటా

✍ జయభేరి, హైదరాబాద్, జూలై 24:



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రధానంగా కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి కేటాయించిన నిధుల అంశంపైనే చర్చ జరిగింది. ఈ క్రమంలోనే కేటీఆర్, రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. రేవంత్ రెడ్డి సభలో ఉండి కూడా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మాట్లాడించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో వెంటనే రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వం అన్ని విషయాల్లో చాలా స్పష్టతతో ఉందని.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఏ నిధులు రాకపోవడంపై చర్చకు అనుమతించాలని కోరామని చెప్పారు. అయితే, కేటీఆర్ సభకు లేట్‌గా వచ్చి.. అసలు విషయం తెలుసుకోకపోతే ఎలా అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇక్కడ ఇంత పెద్ద చర్చ జరుగుతున్నప్పుడు మీ అధినేత కేసీఆర్ ఎక్కడ.. పదేళ్లు నేనే సీఎం, తొలి సీఎం అని చెప్పుకునే ప్రతిపక్ష నేత ఎక్కడ ఉన్నారని రేవంత్ రెడ్డి నిలదీశారు. ప్రధాని మోదీ అంటే భయంతో కేసీఆర్ ఎక్కడో దాక్కొని ఉంటారని రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై కేటీఆర్ కాస్త గట్టిగా.. మీరు మాకు జవాబు చెప్పండి చాలు.. మీకు కేసీఆర్ అవసరం లేదు అని సమాధానం చెప్పారు. దానికి రియాక్షన్ గా రేవంత్ రెడ్డి కేటీఆర్ పై ఆగ్రహం చెందారు. నీలా నేను తండ్రి పేరు చెప్పుకొని మంత్రిని కాలేదని.. కింది స్థాయి నుంచి ఎదిగి ముఖ్యమంత్రిని అయ్యానని మాట్లాడారు. "కేటీఆర్ సీటు మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నా. అంతకంటే దారుణం అని ఎద్దేవా చేశారు. దీనికి కేటీఆర్ స్పందిస్తూ.. రేవంత్ పేమెంట్ కోటాలో సీఎం అయ్యారని మేమూ అనొచ్చుగా అని మాట్లాడారు. దానికి రేవంత్ మళ్లీ కౌంటర్ ఇస్తూ.. పేమెంట్ కోటాలో సీఎంను కాలేదు. మొన్న మీ బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చారు అని అన్నారు. తిరిగి కేటీఆర్ స్పందిస్తూ.. తమకు ఆ అవసరం లేదని.. మీలా చీకటి ఒప్పందాలు మేం చేసుకోబోమని అన్నారు. తమను విలీనం చేయడానికి రేవంత్ రెడ్డి లాగ తాము పరాన్న జీవులం కాదని కేటీఆర్ అన్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో మంత్రి అయ్యానని సీఎం అనొచ్చా? అధ్యక్షా.. సభా నాయకుడు అలా మాట్లాడడం కరెక్టేనా? అని కేటీఆర్ నిలదీశారు.2018లో పార్లమెంట్ లో అవిశ్వాస తీర్మాణం పెడితే మోదీకి మద్దతుగా నిలిచేందుకు బీఆరెస్ సభ నుంచి వాకౌట్ చేసింది. 2019 లో ప్రవేశపెట్టిన ఆర్టీఐ సవరణ చట్టానికి మద్దతుగా బీఆరెస్ రాజ్యసభ సభ్యులు సంతోష్ ప్రత్యేక విమానంలో వెళ్లి ఓటింగ్ లో పాల్గొన్నది నిజం కాదా? అసెంబ్లీ సాక్షిగా నోట్ల రద్దును కేసీఆర్ స్వాగతించారు. గొప్ప నిర్ణయమని పొగడ్తలతో ముంచెత్తింది మీరు కాదా? రాష్ట్రపతి ఎన్నిక, ఉపరాష్ట్రపతి ఎన్నికలో బీజేపీ కి అండగా నిలబడింది బీఆరెస్ కాదా?అన్నింట్లో మద్దతు పలికి పోరాటాలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ట్రిపుల్ తలాక్ విషయంలోనూ బీజేపీకి అనుకూలంగా ఉండేలా బీఆరెస్ వ్యవహరించింది.రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ ఎన్నిక విషయంలోనూ బీజేపీ కి బీఆరెస్ మద్దతు పలికింది. సాగు చట్టాల విషయంలోనూ బీఆరెస్ బీజేపీకి అండగా నిలిచింది. కేంద్రం నుంచి నిధులు కాదు.. మోదీ ప్రేమ ఉంటే చాలు అని ఆనాడు తెలంగాణ ప్రజల సాక్షిగా కేసీఆర్ మాట్లాడారు. ఆదానీ, అంబానీలతో చీకట్లో కుమ్మక్కు అయ్యే అవసరం మాకు లేదు. సభ నిర్వహించేది గాలి మాటలు మాట్లాడటానికి కాదు. రాష్ట్రం దివాళా తీయడానికి కారణం బీఆరెస్ పదేళ్ల పాలన. ప్రతి శాఖలో బిల్లులన్నీ వాళ్లు పెండిగ్ లో పెట్టారు. మీరేం చేశారో చూసే ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇంకా అహంకారంతో ఇతరులను కించపరిచేలా మాట్లాడటం మంచిది కాదు. గుండుసున్నా వచ్చినా మీ బుద్ధి మారకపోతే ఎలా? ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరుతున్నా" అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# ఇక పోలవరం పరుగులే..!

✍ జయభేరి, ఏలూరు, జూలై 24:



పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికే ప్రాజెక్టు నిర్మాణంలో తీవ్ర జాప్యం జరగడంతో కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తోంది. విభజన హామీల అమలు విషయంలో తరచూ విమర్శల్ని ఎదుర్కోవాల్సి వస్తుండటంతో బీజేపీ పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేయాలని భావిస్తోంది.201424 మధ్యకాలంలో జరిగిన రకరకాల పరిణామాల నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్టు తెలుస్తోంది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడానికి సహకరించేందుకు కేంద్రం సుముఖత తెలిపింది. సోమవారం ఏపీ ప్రతినిధి బృందంతో చర్చల తర్వాత నిధుల విడుదలపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సుముఖత వ్యక్తం చేశారు.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం పోలవరం ప్రాజెక్టులో ప్రస్తుతం మిగిలిన ఉన్న పని ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ మాత్రమే. ఈసిఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణం చేపట్టడానికి సాంకేతికంగా అవరోధాలు ఎదురయ్యాయి.201920 మధ్య కాలంలో వరదల్లో డయాఫ్రం వాల్ దెబ్బతింది. గోదావరి ఉపరితలం నుంచి భూమి లోపల రాతి పొరలు తగిలే వరకు తవ్వుకుంటూ నిర్మించిన డయాఫ్రం వాల్ పలు చోట్ల వరద ఉధృతికి కొట్టుకుపోయింది. డయాఫ్రం వాల్‌కు రెండు వైపులా కాఫర్ డ్యామ్‌లను నిర్మించినా కొన్ని చోట్ల గ్యాప్‌లు ఉండటంతో డయాఫ్రం వాల్ పూర్తిగా దెబ్బతింది.దీంతో ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు నిలిచిపోయాయి. 2019 22 వరకు వరుసగా వచ్చిన వరదలతో పాటు అంతకు ముందు 201619 మధ్య వచ్చిన వరదల్లో కూడా ఇది దెబ్బతిని ఉంటుందనే వాదనలు ఉన్నాయి.2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం నిర్మాణ పనుల నుంచి నవయుగ సంస్థను తప్పించి రివర్స్ టెండరింగ్‌లో మేఘాకు పనులు అప్పగించారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై టీడీపీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలవరం నిర్మాణ పనులపై ఏం జరుగుతుందనే ఆసక్తి కూడా అందరిలో ఉంది. కాంట్రాక్టు సంస్థ విషయంలో వైసీపీ మాదిరే టీడీపీ వ్యవహరిస్తుందా అనే అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలోనే స్పష్టత ఇచ్చారు ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడమే తమ ముందున్న లక్ష్యమని అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పారు.ప్రస్తుతం పోలవరంలో ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణమే మిగిలి ఉన్నట్టు తెలుస్తోంది. అందులో డయాఫ్రం వాల్ నిర్మాణం జర్మనీ కి చెందిన బావర్ కంపెనీ నిర్మిస్తుంది. ప్రాజెక్టు నిర్మాణంలో ఏ కంపెనీ వచ్చినా డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని ఆ కంపెనీ చేయాల్సి ఉంటుంది. 201516లో కూడా డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు బావర్ కంపెనీ చేపట్టింది. ఇప్పుడు కూడా వాళ్ళే చేయాల్సి ఉంటుంది. డయాఫ్రం వాల్ టెక్నాలజీ పేటెంట్ బావర్ కంపెనీ వద్ద మాత్రమే ఉంది. దీంతో బావర్ కంపెనీ తోనే మళ్లీ పనులు చేయించాల్సి ఉంటుంది. ఆ పనిని బావర్‌కు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చిపూర్తి చేయించాల్సి ఉంటుంది. మిగతా రాక్ ఫిల్లింగ్ వర్క్ మాత్రం కాంట్రాక్టర్ చేయాల్సి ఉంటుంది.మరో వైపు డయాఫ్రం వాల్ కు సంబందించిన కొత్త డిజైన్లు రావాల్సి ఉంది. కొత్త గోడను కట్టాలా పాత దానికి రిపేర్లు చేయాలా అన్నది కూడా తేల్చాల్సి ఉంది. వాటిపై కేంద్రం స్పష్టత వచ్చాకే పనులు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పోలవరం నిర్మాణ పనుల్లో ఎలాంటి మౌలిక మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది.కేంద్ర ప్రభుత్వం కూడా పోలవరం విషయంలో న్యాయవివాదాలు, సాంకేతిక సమస్యలు, కాంట్రాక్టర్ల సమస్యలు వంటి కారణాలతో ప్రాజెక్టును జాప్యం చేయడానికి అంగీకరించకపోవచ్చని తెలుస్తోంది. జాతీయ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న పోలవరం విషయంలో గతంలో జరిగిన పొరపాట్లకు తావిచ్చేందుకు బీజేపీ సుముఖంగా లేనట్టు తెలుస్తోంది.సోమవారం ఏపీ ప్రతినిధులకు ఇదే విషయాన్ని కేంద్ర జలశక్తి మంత్రి సూచించినట్టు సమాచారం.పోలవరం తొలిదశ పనుల కోసం రూ.12,157 కోట్ల విడుదలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్టు ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు.నిధుల అంశాన్ని కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకెళ్లనున్నారు.పోలవరం తొలిదశలో 41.15 మీటర్ల వరకు నీళ్లు నిల్వ చేసేందుకు వీలుగా ప్రాజెక్టు నిర్మాణం, పునరావాస పనుల కోసం రూ.12,157 కోట్లను విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వ ప్రతినిధి బృందం సోమవారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానా యుడు, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివా సవర్మల నేతృత్వంలో ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఎంపీలు.. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ప్రాజెక్టు పరిస్థితిని వివరిస్తూ వినతిపత్రం ఇచ్చారు.దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్టు మంత్రి నిమ్మల తెలిపారుపోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి ఎన్డీయే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, చంద్రబాబు సారథ్యంలో పోలవరం నిర్మాణ పనుల్ని పూర్తి చేయడానికి సాయం చేస్తామని హామీ ఇచ్చారని మంత్రి రామానాయుడు చెప్పారు.పోలవరం ప్రాజెక్టును వైసీపీ నిర్లక్ష్యం చేసిందని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఆరోపించారు.2024 జూన్ వరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై రూ. 21,898.28 కోట్లు ఖర్చు చేయగా అందులో రూ. 17,167.57 కోట్లను ప్రాజెక్టుకు జాతీయ హోదా వచ్చిన తర్వాత ఖర్చు చేశారు. ఇందులో ఇప్పటివరకు రూ.15,146.27 కోట్లను కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లించింది. రూ. 2021.30 కోట్ల రావాల్సి ఉంది. వాటిని విడుదల చేయాలని కోరారు. తొలి దశ పూర్తి చేయడానికి రూ.12వేల కోట్లు కావాలని కోరగా కేంద్రం సానుకూలంగా ఉందని ఏపీ మంత్రులు చెబుతున్నారు.

# ప్రభుత్వ భూమిలో యదేచ్ఛగా మట్టి తవ్వకాలు

- ప్రభుత్వ భూమిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- కాసులు కురిపిస్తున్న మట్టి దందా
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

✍ జయభేరి, హైదరాబాద్, జులై 24:



ఘట్కేసర్ మండల ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా అక్రమార్కులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై యదేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రికి రాత్రే సర్కారు భూముల్లో తవ్వకాలు చేపట్టి మట్టిని వెయ్యిల రూపాయలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి కొడుతున్న అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడకపోవడంపై అధికారులకు కూడా ముడుపులు బాగానే అందుతున్నాయనే అనుమానం గట్టిగానే వ్యక్తం చేస్తున్న స్థానికులు. ఘట్కేసర్ మండలంలోని అవుషాపూర్ గ్రామం లో సర్వేనెంబర్ 96 లోని ప్రభుత్వ భూమి దాదాపు 5 ఎకరాల్లో మట్టి తవ్వకాలు మొదలుపెట్టారు. ఇక్కడ తవ్విన మట్టిని మొరాన్ని ప్రైవేటు వెంచర్లకు, నగరానికి తరలిస్తూ బాగానే సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతకుముందే ఈ ప్రభుత్వ భూమిలో ఒక బడా రియల్ ఎస్టేట్ సంస్థ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డు నిర్మాణం చేపట్టింది. అయితే రెవెన్యూ యంత్రాంగం మాత్రం ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ను కూడా లెక్క చేయకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి ఆ ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు పావులు కదుపుతున్నారు. అలాగే కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 368,369 లోని ప్రభుత్వ భూమిలో జోరుగా మట్టి తవ్వకాలు చేపట్టి మట్టిని తరలిస్తున్నారు. సెలవు రోజుల్లో ఎక్కువగా మట్టి తవ్వకాలు చేపట్టి టిప్పర్లతో మట్టిని నగరానికి తరలిస్తున్నారు. విలువైన ప్రభుత్వ భూముల్లో నుంచి ప్రైవేటు వెంచర్ల కోసం దారులు వేసుకుంటున్నా కూడా అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా జరిగే మట్టి తవ్వకాలను నిలిపివేయాలని వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రత్నాలయంలో చోరీ

- విలువైన బంగారు వెండి ఆభరణాలు, పంచలోహ విగ్రహాలు అపహరణ
- క్లూస్ టీమ్, ఆధారంగా కేసు నమోదు చేసినట్లు పోలీసుల వెల్లడి

జయభేరి, జులై 24:

గుర్తు తెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి బంగారు, వెండి ఆభరణాలు అపహరించుకు పోయారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం అలియాబాద్ లోని రత్నాలయం లో చోటు చేసుకుంది. ఈ నెల 23న రాత్రి రోజువారి మాదిరిగా ఆలయ పూజారులు స్వామి వారి నిత్య కార్యక్రమాలు పూర్తయిన అనంతరం గుడి తలుపులు మూసి వెళ్ళిపోయారు. అర్ధరాత్రి సుమారు 1 గంట సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం వెనుక భాగంలో ఉన్న డోర్ యొక్క ఐరన్ గ్రిల్ ను కట్ చేశారు. అనంతరం ఆలయంలోకి ప్రవేశించి బంగారు వెండి ఆభరణాలు అపహరించుకు పోయారు. ఉదయం ఆలయం తెరవడానికి పూజారి విచ్చేయగా ఆలయ ద్వారం తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి లోనికి వెళ్లి చూడగా స్వామి వారి ఆభరణాలు కనిపించలేదు. దీంతో ఆలయ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో అక్కడికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. కాగా ఆలయంలో సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు, 13.5 కిలోల వెండి ఆభరణాలు, 60 కిలోల పంచలోహ విగ్రహాలు చోరీ అయినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. సీసీ పుటేజి ఆధారంగా నిందితులను అతి తొందర్లోనే పట్టుకుంటామని శామీర్ పేట్ పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.






# వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు

- స్పందించి అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కుండ భానుచందర్

జయభేరి, మేడ్చల్ :

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా అధికారులను నిలదిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న యువ నాయకుడు కుండ భానుచందర్ ను పలువురు అభినందిస్తున్నారు. ఈ మధ్యకాలంలో మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్ నగర్ కార్పొరేషన్ లో ఏడాదిన్నర బాలుడు మృతి చెందిన నేపథ్యంలో గుండ్లపోచంపల్లి పరిధిలో రోజురోజుకు వీధి కుక్కల బెడద ఎక్కువైతుందని కుక్కల బారినుండి ప్రజలను కపడలంటూ సోషల్ మీడియా ద్వారా సమస్యను కుండ భానుచందర్ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కమిషనర్ శ్రీవారి బుధవారం బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ సహకారంతో వీధి కుక్కలను ఎనిమాల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించారు. ఈ సందర్భంగా కుండ భానుచందర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గుండ్లపోచంపల్లిలో వీధి కుక్కల స్వైర విహారం ఎక్కువైతుండటంతో ప్రజల ఇంటి నుండి బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. మున్సిపాలిటీలోని సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న కమిషనర్ శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సూపర్వైజర్ భేరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

- ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వ్యాపారులకు జరిమానా విధించిన మేడ్చల్ మున్సిపల్ అధికారులు

జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలో వ్యాపారులు ప్లాస్టిక్ కవర్ల వాడకానికి స్వస్తి పలకాలని, లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని మున్సిపల్ అధికారులు వ్యాపారులను హెచ్చరించారు. బుధవారం మేడ్చల్ పట్టణంలోని పలు వ్యాపార సముదాయాలలో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మేడ్చల్ పరిదిలోని 33 దుకాణాల్లో తనిఖీలు చేసిన అధికారులు 120 మైక్రోన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న 18 దుకాణ యజమానులకు రూ 15,400 ల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ చట్టవ్యతిరేకంగా ప్లాస్టిక్ కవర్లు విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా మార్కెట్ కు వెళ్ళేటప్పుడు జూట్ బ్యాగులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్వీరల్మెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, సానిటరీ ఇంచార్జ్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన రహదారులు...?

- ప్రభుత్వం మారిన ప్రజా ప్రయోజనాల కోసం.. ఏ ప్రభుత్వం వచ్చిన పూర్తిస్థాయిలో రహదారులు.. రోడ్లు నిర్మించి వాహందారులను ప్రమాదాల నుండి కాపాడాలని ఈ ప్రభుత్వాన్ని ప్రజల కోరుతున్నారు.

జయభేరి, కైకలూరు :



ఏ ప్రభుత్వం వచ్చినా ఏ పాలకూడా వచ్చినా పేద ప్రజలు నాడు తెలుసుకున్నవాడే నిజమైన నాయకుడు ఇటీవల కాలంలో ప్రభుత్వం... గత ప్రభుత్వం.. రహదారులు మరవత విషయంలో జాప్యం చేశారని. వాహనదారుల నుండి విమర్శ వెలువెత్తుతున్నాయి.. ఈ ఎండేఏ.. కూటమి ప్రభుత్వమైనా రహదారులు నిర్మించి వాహందారుల.. ప్రమా దాల్ నుండి కాపాడాలనీ.. ఈ ప్రభుత్వంలో హయంలో న్యాయం చేస్తారని వాహనదారులు... ప్రజలు ఆకాంక్షన్స్ ఉంటున్నారు ప్రభుత్వం తదితరుగా రహదారులు మరణాలను తగ్గించి రహదారుల మరణాలను తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజల కోరుకుంటున్నారు.. ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉందంటున్న కొంతమందిఅభిమానులు.. ఏది ఏమైనా పూర్తిస్థాయిలో రహదా రూలు.. నిర్మించి ప్రమా దాల్ నుండి ప్రజలను కాపాడాలని ప్రజల కోరుకుంటున్నారు.

# అంటూ రోగాలకు నిలయంగా కైకలూరు మారనుందా?

- పంచాయతీ సిబ్బంది క్లోరేషన్ బీజింగ్..
- దోమల మందు పిచికారి ఏది?

జయభేరి, కైకలూరు :



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతాంగం ఆక్వా రైతు యంత్రాంగం పూర్తిగా నష్టపోయారు రైతులు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు కైకలూరులో అంటూ రోగాలు నివారణ చర్యలు పంచాయతీ అధికారులు పూర్తిస్థాయిలో చేపట్టడం లేదని విమర్శ వెళ్లి వస్తున్నాయి ఇప్పటికైనా.. సంబంధిత శాఖ అధికారులు అంటు రోగాలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టి క్లోరేషన్ బ్లీచింగ్ దోమల మందు పిచ్చిగారి చేసి అదేవిధంగా డ్రైన్లు పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని ప్రజల ఆరోగ్యం కాపాడాలని ఈ ప్రాంత ప్రజలు ముక్తకటం కోరుతున్నారు

▶▶ మొదటిపేజీ తరువాయి

# అన్యాయమే జరిగిందా..?

వచ్చే పన్నుల ఆదాయాన్ని రాజ్యాంగ పరంగా తనకు ఉన్న వెసులుబాటును బట్టి రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది. మిగిలిన వాటితో వివిధ రాష్ట్రాల్లో దేశానికి ఉపయోగపడే ప్రాజెక్టులు చేపడుతుంది. ఆ కోణంలో తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు వస్తాయి. అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లే పన్నుల్లో వాటాలతో పాటు ..గ్రాంట్లు, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద నిధులు వస్తాయి. తెలంగాణకు ఏ విషయంలోనూ లోటు ఉండదు నిబంధనల ప్రకారం రావాల్సినవన్నీ వస్తాయి. కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు ప్రకటించారు. ఈ ప్రాజెక్టుల్లో తెలంగాణకూ మేలు జరగనుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు ఇండస్ట్రీయల్ కారిడార్‌లో భాగంగా తెలంగాణలోని 210 కి.మీల భాగం ఉంది. పాలమూరు జిల్లా పరిధి ఎక్కువగా ఉంది. ఈ కారిడార్ కింద కేంద్రం కేటాయించే నిధులు ఎక్కువగా తెలంగాణకు వస్తాయి. తెలంగాణలో రైల్వే, రోడ్ల నిర్మాణాలతోపాటు ఇతర రంగాల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యపరంగానే నిధులు కేటాయించారు. వెనుకబడిన 150 జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించనుంది. ఇందులో తెలంగాణకు చెందిన జిల్లాలు కూడా ఉరాాయి. నాటి సీఎం కేసీఆర్ అయినా.. నేటి సీఎం రేవంత్ రెడ్డి అయినా కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ప్రత్యేకసాయం కోరుతూ వినతి పత్రాలు ఇచ్చారు. సాధారణంగా చట్టం ప్రకారం వచ్చేవి.. కేంద్ర ప్రాయోజిత పథకాల గురించి ప్రత్యేకంగా అడగాల్సిన పని లేదు. తెలంగాణకు ప్రత్యేకమైన నిధుల కోసమే అడుగుతూ వస్తున్నారు. అయితే అలా అడిగిన వాటికి సరైన ప్రతిపాదనలు పెట్టలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇటీవల రేవంత్ ఢిల్లీ పర్యనటలో మూసి ఆధునీకీకరణ ప్రాజెక్టుకు నిధులు అందించాలని కోరారు. కానీ ఆ ప్రాజెక్టు డీపీఆర్ కూడా ఇంత వరకూ రెడీ కాలేదు. కేంద్ర దగ్గరకు సరైన ఫార్మాట్ లో ప్రతిపాదనలు రాకుండా నిధులు కేటాయించడం అసాధ్యం. అలాగే విబజన చట్టంలోని అంశాల విషయంలోనూ గతంలోనే క్లారిటీ ఇచ్చారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీకి బదులుగా ఓవర్ హాలింగ్ యూనిట్ ను పెట్టారు. ఇక పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో దేనికో ఓ దానికి జాతీయ హోదా ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. కానీ వాటి డీపీఆర్‌లు ఇంత వరకూ సమర్పించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ములుగు గిరిజన యూనివర్శిటీ నిర్మాణం పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే చేపడుతుంది. ప్రత్యేకంగా యూనివర్శిటీకి కేటాయించకపోయినా ఆయా శాఖల బడ్జెట్ నుంచి సర్దుబాటు చేసే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో అనేక విద్యాసంస్థలకు పెద్దగా నిధులు బడ్జెట్ లో కేటాయించక పోయినప్పటికీ నిర్మాణాలు పూర్తయిపోయాయి. ఏపీ రాజధానికి పదిహేను వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడంతో మరి తెలంగాణకు ఏంటి అన్న చర్చ ప్రారంభయింది. ఏపీ రాజధానికి అప్పు ఇస్తారో.. గ్రాంట్ గా ఇస్తారో స్పష్టత లేదు. అయితే అలా తెలంగాణకు ప్రత్యేకంగా ఏమీ ప్రకటించలేదు. ఐఐఎం అడిగినా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు కేంద్రం.. కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి... తెలంగాణకు ఇవ్వాల్సిన అవసర ఏముందని అనుకునే అవకాశం ఉండదని.. అన్ని రాష్ట్రాలకు న్యాయం చేయడమే కేంద్రం ఉద్దేశమని అంటున్నారు. మొత్తంగా బడ్జెట్ పై జరుగుతున్న చర్చల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందనేది పాక్షికమైన వాస్తవం మాత్రమే. కేంద్ర బడ్జెట్ లో అన్ని రాష్ట్రాలకు కేటాయింపులు ఉంటాయి. అయితే.. కొన్ని రాష్ట్రాలకు మాత్రం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఈ సారి ఏపీ, బీహార్‌లకు మాత్రమే ఆ కేటాయింపులు ఉన్నాయి. మరే రాష్ట్రానికీ లేవు. అందుకే మిగతా రాష్ట్రాలన్నీ తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్నాయి. కానీ ఆయా రాష్ట్రాల్లో ప్రాజెక్టులకు వేల కోట్లు ప్రకటించినప్పుడు మిగిలిన రాష్ట్రాలు కూడా అలాగే ఫీల్ అయ్యాయి. కర్ణాటకలో మెట్రోకు ఇరవై వేల కోట్లు.. గజరారత్, కేరళ, తమిళనాడు ఇలా పలు రాష్ట్రాలకు గతంలో నిధులు ప్రకటించారు. అప్పుడీ రాష్ట్రాలు కూడా ఇలాగే ఫీల్ అయ్యాయి.

# బాలుడిపై వీధి కుక్కల దాడి

- గుండ్లపోచంపల్లిలో ఘటన..
- చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు..



జయభేరి, మేడ్చల్ :

వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు స్వర విహారం చేస్తున్నాయి. వీధి కుక్కల బెడదను నివారించేందుకు అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్న వీధి కుక్కల దాడులు మాత్రం ఆగడం లేదు. తాజాగా గుండ్లపోచంపల్లిలో వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. వెంచర్ లో ఆడుకుంటున్న ఓ బాలుడిని తీవ్రంగా గాయపరిచాయి. ఈ ఘటన బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి నాలుగవ వార్డులోని చోటు చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి బతుకుదెరువు కోసం హైదరాబాద్ కు వచ్చిన కూలీలు గుండ్లపోచంపల్లిలోని ప్రెస్టీజ్ గ్రీన్ వెంచర్ లో భావన నిర్మాణ కార్మికులగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు కూలి పనులలో ఉండగా వెంచర్ లో ఆడుకుంటున్న గగన్(4) అనే బాలుడుపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దింతో బాలుడిని నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి నిలకడగా ఉందని బంధువులు తెలిపారు.

# ప్రమాద రహిత వారోత్సవాలు




జయభేరి, మేడ్చల్ :

రహదారిపై వాహనదారులు తప్పనిసరిగా భద్రత నియమాలు పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ప్రమాదం వాటిల్లుతుందని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ అన్నారు. బుధవారం మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ హాజరయ్యారు. ప్రమాద రహిత వారోత్సవాలు ఈ నేల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతాయని డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రోడ్డు సేఫ్టీ గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిపో మేనేజర్ ఎం.సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్ వి.స్నేహాలత, డిపో సిబ్బంది, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా జన్మదిన వేడుకలు

జయభేరి, మేడ్చల్ :

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ పార్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు దక్కుతుందని గుండ్లపోచంపల్లి చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో కేటీఆర్ అనేక పోరాటాలు చేసి తెలంగాణ సాదించుకోవడంలో తన వంతు పాత్ర పోషించడాని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన యువ నాయకుడు కేటీఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్ రెడ్డి, భేరి బాలరాజు, చింత పెంటయ్య, కో అప్షన్ సభ్యుడు బట్టికడి దేవేందర్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సురేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, దప్పు మహేష్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిభిరం

- కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



జయభేరి, మేడ్చల్ :

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం చాల సంతోషంగా ఉందని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని తెలంగాణ భవన్ లో నిర్వహించిన రక్తదాన శిభిరంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాన శిభిరంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బంగారు తెలంగాణ కై అలుపెరగని పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిభిరంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఐటీ మంత్రిగ ఉన్న కేటీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలంగాణ ఉధ్యమంలో కూడా తమదైన శైలిలో ఉద్యమం చేసి ఉద్యమానికి తనవంతు బలం కేటీఆర్ చేశారన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉంటూ పార్టీని, పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పల చూసుకుంటున్న కేటీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకునేలా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్, మేడ్చల్ మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ విష్ణు చారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బలగం రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్ టియుటీఎస్ తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

- కొర్ర లోక్య నాయక్
- పిఆర్ టియుటి ఎస్ దేవరకొండ మండల అధ్యక్షులు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఉపాధ్యాయుల సమస్యల కొరకు పి ఆర్ టి యు టి ఎస్ నిరంతరం పనిచేస్తుందని దేవరకొండ పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు కొర్ర లోక్య నాయక్ తెలిపారు.బుధవారం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షుడు కొర్ర లోక్యా నాయక్, జి ఎస్ దామోదర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి ఆర్ టీ యూ టీ ఎస్ జిల్లా అధ్యక్షులు ఫణి కుమార్ , పి ఆర్ టి యు టీ ఎస్ మాజీ అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఏకైక సంఘం పీఆర్టీయూ అని కొనియాడారు. ప్రతి ఉపాధ్యాయుడు పీఆర్టీయూ సంఘంపై విశ్వాసంతో సభ్యత్వం పొందాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోనే పటిష్ట మైన పి. ఆర్.టి.యు టీ ఎస్ సంఘం ఉపాధ్యాయుల, విద్యా రంగ సమస్యల సాధనకై ముందుండి పాఠశాల పతిష్టతకు విద్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఆర్ టి యుటిఎస్ గౌరవాధ్యక్షులు చేరుపల్లి శ్రీనివాసులు, దేవరకొండ మండల విద్యాధికారి ఏ .మాత్రు, చందంపేట మండల విద్యాధికారి ఈ.సామ్య నాయక్, బాలికల ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెరీ రెబక, డివిజన్ టార్జాన్ చందర్ నాయక్,వసికర్ల రమేష్,రమణ, గాదె వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ శేఖర్, కిరణ్ కుమార్, ఎం కళ్యాణి, నాగమణి పిడి జయ, బక్కయ, కలమ్మ, పెద్దన్న, జగదీష్,చంద్రయ్య,నాగరాజు తదితరులు పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వం పొందారు.

## లాప్రోస్కాఫ్ ద్వారా క్యాన్సర్ గడ్డలు తొలగించిన సంజీవని వైద్యులు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని సాయి సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో బుధవారం అధునాతన సాంకేతిక నిపుణుల సహకారంతో లాప్రోస్కాఫ్ సర్జరీ ద్వారా అతి సులువుగా క్యాన్సర్ గడ్డలను తొలగించారు.మండలంలోని శాకెల్లి గ్రామానికి చెందిన నోముల అండాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి దేవరకొండలోని సంజీవని హాస్పిటల్లో అడ్మిట్ చేయాగ ఆవిడను పరీక్ష చేసిన వైద్యులు డా.కృష్ణబాధితురాలు కడుపులో అతి భయంకరమైన పెద్దపెద్ద క్యాన్సర్ గడ్డలు ఉన్నట్లు గుర్తించారు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు వివరించగా వారు ఎలాగైనా తమ అండాలును కాపాడాలని విన్నపించుకోగా బుధవారం అధునాతన సాంకేతిక నిపుణుల సహకారంతో లాప్రోస్కాఫ్ సర్జరీ ద్వారా అతి సులువుగా క్యాన్సర్ గడ్డలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈలాంటి అధునాతన వైద్యం చేయించుకోవడానికి హైద్రాబాద్ లాంటి మహా నగరాలలో మాత్రమే లభించే ఈ లాప్రోస్కాఫ్ వైద్య సదుపాయం మారుమూల ప్రాంతమైన దేవరకొండలో ఉండడం,దాని ద్వారా అనేక మంది వ్యాధిగ్రస్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదే కాకుండా మరిన్ని అధునాతన వైద్య సేవలు సంజీవనిలో పేద ప్రజల ఆరోగ్య ప్రయోజనాల కోసం ఏర్పాటు చేశామని వాటిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సర్జరిలో తనకు సహకరించిన వైద్యులు అనస్తేషియా డాక్టర్ జవహర్,డా.యుగంధర్,వైద్యసిబ్బంది నాగ,నందు,శివ,మంజుల,శాంతి తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం మొక్కలు నాటుదాం వాటిని కాపాడుదాం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండమొక్కలు నాటుదాం వాటిని కాపాడుకుంటే అవి మనలని కాపాడుతాయి నినాదంతో స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నందు అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి,కోశాధికారి పంగునూరు లింగయ్య,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి,సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గం సభ్యులు అస్సం పాండరయ్య,జంపాల యాదగిరి,సత్యనారాయణ, సభ్యులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. భూమి విస్తీర్ణములో మూడోభాగం చెట్లు ఉంటే మనకు కావలసిన ఆక్సిజన్, వర్షపాతం, నీడ, పశుపక్షాదులకు ఆహారం సంవృద్ధిగా లభించి దేశం ఆహ్లదంగా, ఆనందంగా ఉంటుందని, కాబట్టి వర్షాకాలంలో అందరు మొక్కలు నాటి కాపాడుబాధ్యత తీసుకోవాలని కార్యదర్శి అంకం చంద్రమౌళి అన్నారు.




# మహిళా శక్తి కార్యక్రమం అమలులో మన జిల్లా ఆదర్శంగా నిలవాలి

- మహిళలకు జీవనోపాధి కల్పన ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- మహిళాశక్తిలో మన జిల్లా బ్రాండ్ క్రియేట్ చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- మహిళా శక్తి అద్భుతమైన కార్యక్రమం
- ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాం.
- జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల



**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి:**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళాశక్తి కార్యక్రమంపై మండల, జిల్లా మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, డిపిఎం లు, ఏపియంలు, సిసిలు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో అవగాహన సమీక్షా సదస్సు నిర్వహించారు. మహిళా సమాఖ్యల ద్వారా 13 అంశాలలో వ్యాపారులు నిర్వహణకు అవకాశం ఉన్నదని, మహిళా శక్తి యూనిట్లు ఎంపికపై మహిళా సమాఖ్య సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమం పై మహిళలకు అవగాహన కల్పించడానికి ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో 11 మండల, ఒక జిల్లా సమాఖ్యలున్నాయని తెలిపారు. 364 గ్రామ సమాఖ్యలు, 8050 మహిళా స్వయం సహాయక సంఘాల్లో 84645 మంది సభ్యులున్నారని తెలిపారు. వీటిలో 66 దివ్యాంగుల సంఘాలున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం 255.82 కోట్లు బ్యాంక్ లింకేజీ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 61.06 కోట్లు లాక్ష్యాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధిని మెరుగుపరచడానికి మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యంత పటిష్టమైన వ్యవస్థ మహిళా సంఘాలేనని ఆర్థిక సాధికారత, సంపద సృష్టికి మహిళా సంఘాలు కేంద్రాలుగా మారడం ద్వారా అర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. 13 యూనిట్లు ఏర్పాటు లక్యం కాగా 4561 మందిని ఎంపిక చేయాల్సి ఉన్నట్లు తెలిపారు.



స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు ద్వారా వ్యాపారాలను ప్రోత్సహించి మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి ప్రధాన లక్ష్యమని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ వ్యాపారులు ఎంచుకుని, అవసరమైన నైపుణ్యాన్ని అందించడం ద్వారా వ్యాపారాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల ద్వారా రుణాలు అందుచేయనున్నట్లు తెలిపారు. ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పనకు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథక లక్ష్యమని అన్నారు. మహిళా శక్తి పథకంలో జిల్లాలో మైక్రో ఎంటర్ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ఏర్పాటు, మీ సేవా కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కష్టం హైయరింగ్ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ తదితర 13 రకాల జీవనోపాదులు కల్పన జరుగుతుందని సూచించారు.

మహిళా సంఘాలు బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకం అద్భుతమైన కార్యక్రమమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మన జిల్లాను ఆదర్శంగా తయారు చేయాలని సూచించారు. మహిళా సంఘాలు ద్వారా జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులు, అంగన్వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులు కుట్టించే కార్యక్రమాన్ని చేపట్టామని, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు అప్పగించామని తెలిపారు. యూనిఫామ్స్ కుట్టే పనులు పూర్తి అయ్యాయని తదుపరి మాల్స్, ఏజెన్సీల నుండి దుస్తుల ఆర్డర్లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓ కు సూచించారు. నాణ్యత పాటించడం వల్ల వ్యాపారం వృద్ధి చెందుతుందని, తద్వారా మీరే ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని ఆయన తెలిపారు. మన జిల్లాలో ప్రసిద్ధి చెందిన కాళేశ్వరం, కొడవ టన్చ దేవాలయాలు, పాండవుల గుట్ట వంటి పర్యాటక ప్రాంతాలు న్నాయని అలాంటి తదితర జన సంచారం ఉండే ప్రాంతాలలో క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆహార పదార్థాలు తయారులో నాణ్యత పాటించాలని అన్నారు. ఇష్టపడి పనిచేస్తే చేపట్టిన ప్రతి పని విజయవంతం అవుతుందని, తద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. ఎంచుకున్న వ్యాపార రంగాలపై గ్రామ, మండల, జిల్లా సమాఖ్య సమావేశాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళా శక్తి పథకానికి ఆసక్తి, అనుభవం, చేయాలన్న సంకల్పం ఉన్న లబ్ధిదారులను ఎంపిక ఆగష్టు 1వ తేదీ వరకు ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో విజయ పాల సేకరణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తృణ ధాన్యాల తయారును కూడా ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నరేష్, అదనపు డిఆర్డిఓ గోవింద రావు, డిపిఎంలు, ఏపీఎంలు, సిసిలు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బండారు మంజుల, కార్యదర్శి స్వరూప, మండల గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయంలో ఆర్టీసీని నిర్వర్యం చేసారు

- మంత్రి పొన్నం

**జయభేరి, హైదరాబాద్:**

ఆర్టీసీని చంపి ఆర్టీసి ఉంటదా తీసేస్తారా అనే పరిస్థితుల్లో రిటైర్డు ఎక్స్క్యూటివ్ డైరెక్టర్ నీ ఎండీ గా పెట్టీ ఆర్టీసి నీ నిర్వీర్యం చేశారుని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం నాడు శాసనసభలో అయన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఉద్యోగుల మీద ఒక కమిటీ వేసి 10 సంవత్సరాల్లో చేయకుండా ఎన్నికల ముందు ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఎలాంటి చర్చ లేకుండా ఆర్టీసి యాజమాన్యం తో కూడా మాట్లాడకుండా ఆదరాబాదరాగా తీసుకొచ్చారు. దానికి రాజకీయ రంగు పిలవడానికి కార్మికులను రెచ్చగొట్టి గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని గవర్నర్ ఇంటి ముందు ధర్నా చేపించిన మాట్లాడుతున్నారు.కార్మిక సంస్థలను రద్దు చేసి వీళ్ళు యూనియన్ల గురించి మాట్లాడుతున్నారు. మీకు ఏం హక్కు ఉంది..రద్దు చేసిన మీరు పునరుద్ధరణ గురించి మాట్లాడే హక్కు ఉందా. కార్మికులకు ముందు క్షమాపణ చెప్పి అడగండి. ఆర్టీసి అధ్యక్షడు గా మీరు,మీ కుటుంబ సభ్యులు ఉండి 50 రోజులు సమ్మె చేస్తూ కార్మికులు చనిపోయిన పట్టించుకోని ఇప్పుడు మాట్లాడతారా. 10 సంవత్సరాల్లో ఒక్క బస్సు అయినా కొన్నారా.? మా ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నేతృత్వంలో కొత్త బస్సులు కొన్నది. 2013 నుండి పెండింగ్ లో ఉన్న 280 కోట్ల బాండ్ల బకాయిలు 80 కోట్లు చెల్లించాం. ఆన్లైన్ లో యాజమాన్యం ఇతర అవసరాల రీత్యా కడుతుందని అన్నారు.



మా ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మికులకు సంబంధించిన పిఎఫ్, సీసీఎస్ నిధులు వాడుకోలేదు. 4 వేల కోట్ల కార్మికుల పైసలు మీ ప్రభుత్వం వాడుకుంది. ఆర్టీసి 7 వేల కోట్లతో మాకు అప్పగించారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద నెలకు 300 కోట్లు కేటాయిస్తుంది. ఇప్పటికే 70 కోట్ల మంది మహిళలకు ఉచితంగా ఆర్టీసి లో ప్రయాణం చేశారు. 2400 కోట్ల రూపాయల మేర ప్రయాణం చేస్తే 2000 కోట్లు ప్రభుత్వం మహ లక్ష్మి ద్వారా ఆర్టీసి చెల్లించిందని అన్నారు. చనిపోయిన ఆర్టీసి కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా వారి పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చాం. ఆర్టీసి తార్నాక హాస్పిటల్ లో సిటీ స్కాన్, ఎమ్మారై, అధునాతన సౌకర్యాలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నాం. 45 లక్షల మంది ప్రయాణం చేసే సంస్థ నిత్యం 56 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 3035 ఉద్యోగాలకు నియామకాలు చేస్తున్నాం. ఆర్టీసి లో ఉన్న డ్రైవర్లకు కండక్టర్లకు మా ప్రభుత్వం తరుపున అభినందనలు తెలుపుతున్న. ఓవర్ లోడ్ అయిన మాట వాస్తవమే పని భారం పెరిగిన 8 గంటల తరువాత కూడా పని చేసే వారికి పెమెంట్ చేస్తున్నాం. 95 శాతం అక్యుపెన్సి పెరిగింది. నష్టాల ఉన్న ఆర్టీసి ఈ 3 నెలల్లో ఆపరేషనల్ లాస్ లేకుండా ఓవర్ కం ద్వారా బయట పడుతున్నాం. ఆర్టీసి ఉంటాదో ఉండదో అనే పరిస్థితి నుండి ఆర్టీసి ముందుకు తీసుకెళ్ళం. మీ బంధువు అయినా ఈడి నీ ఎండీ చేశారు. 50 రోజులు సమ్మె చేసిన పట్టించుకోలేదు. 50 వేల ఆర్టీసి కార్మికుల కుటుంబాలు వ్యతిరేకిస్తున్నాయి..మనం గెలవలేమని విలీనం అనే అంశన్ని ఎన్నికల ముందు తెచ్చారు. అయినా వాళ్ళు ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం పీఆర్సీ ఇచ్చాం. 35 కోట్ల అదనపు భారం వుంది. 2013 నుండి ఉన్న 280 కోట్ల బకాయిల్లో 80 కోట్లు విడుదల చేసింది. మిగిలినవి కూడా త్వరలోనే విడుదల చేస్తాం. ఆర్టీసి కార్మికుల పై మీకు చిత్తశుద్ధి ఉంటే 10 సంవత్సరాల్లో ఆర్టీసీని ఎందుకు చంపే ప్రయత్నం చేశారు. ఆర్టీసి ఆస్తులను వాళ్ల పార్టీ నాయకులకు అప్పనంగా తక్కువ ధరలకు అప్పగించారు. మా ప్రభుత్వానికి ఆర్టీసి కార్మికుల సంక్షేమం ప్రజా రవాణా సౌకర్యం మా బాధ్యత. కార్మికులకు సంబంధించి భవిష్యత్ లో అన్ని చర్యలు తీసుకుంటాం. ఆర్టీసి కార్మికులకు సంబంధించి మాట్లాడే నైతిక అర్హత బి ఆర్ఎస్ నేతలకు లేదు. బడ్జెట్ లో 1500 కోట్లు పెట్టీ 400 కోట్లు కూడా కేటాయించకపోయేది. ఆర్టీసి ఉద్యోగుల అంశం పరిశీలన లో ఉందని అన్నారు.

## మద్యం సేవించి పాఠశాలకి వచ్చిన ప్రధాన ఉపాధ్యాయుడు

- అడిగిన వారిపై మండిపాటు

**జయభేరి, ములుగు:**

వాజేడు మండలం ధర్మవరం గ్రామంలోని ఆధార్ అప్డేట్ ఫారం పై సంతకం పెట్టించడానికి కొంతమంది గ్రామస్తులు వెళ్లగా మద్యం సేవించి పాఠశాలకు వచ్చిన గెజిటెడ్ హెడ్మాస్టర్, గ్రామస్తులపై దుర్భాషలాడాడు.

నేను సంతకం పెట్టను ఏం చేస్తారో చేసుకోండని ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడు విద్యార్థులకు పాఠాలు చెప్పవలసిన ప్రధాన ఉపాధ్యాయుడు పాఠశాలలలోకి త్రాగిరావటం చాల భాదగా ఉందని తక్షణమే ఆ ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## పెద్దమునగల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం

- పరిశీలించిన యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆడెపు వీరేందర్

**జయభేరి, నేరడి గొమ్ము :**

నేరేడు గొమ్ము మండలంలోని పెద్దమునగల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ను పరిశీలించిన యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆడెపు వీరేందర్. బుధవారం నాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని నాణ్యమైన భోజనం పెట్టాలని ధరలకు అనుగుణంగా నిత్యవసర వస్తువులకు రేట్లు పెంచాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించాలి ఖాళీగా ఉన్నటువంటి టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలని రెగ్యులర్ ఎంఈఓ ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ సందీప్ నవీన్ భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా ఉన్న డీసీఎంను తనిఖీ చేయడం

- డీసీఎంను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు

**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో బుధవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలోస్థానిక పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న డీసీఎంను తనిఖీ చేయడం జరిగింది. ఈ డీసీఎం లో దాదాపుగా 70 ఆవు దూడలను ఒకదానిపై ఒకటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాలోని హనుమాన్ జంక్షన్ నుండి హైదరాబాదులోని తుక్కుగూడకు తరలిస్తున్నట్లు డీసీఎం డ్రైవర్ తెలపడంతో అట్టి డీసీఎంను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి ఆ డీసీఎం లో ఉన్న ఆవు దూడలను వేరే వాహనాల ద్వారా చందూరులోని యుగ తులసి గోశాలకు ప్రత్యేక ఎస్కార్ట్ ద్వారా తరలించడం జరిగిందని ఎస్సై రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఇలా ఆవు దూడలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం తో పాటు సంతోష్ అనే యజమానిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ జగన్ నాయక్ కానిస్టేబుల్ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## సమంత ప్రాజెక్ట్‌లో మీర్జాపూర్ యాక్టర్..

# క్రేజీ టాక్‌లో నిజమెంత..?

సమంత నెక్ట్స్ హిందీ వెబ్ సిరీస్ సిటాడెల్‌లో మెరువనున్న విషయం తెలిసిందే. రాజ్ డీకే దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా
మా ఇంటి బంగారం టైటిల్‌తో రాబోతున్న సినిమాపై కూడా వర్క్ చేస్తోంది సామ్. ఈ చిత్రాన్ని సమంత హోం ప్రొడక్షన్
బ్యానర్ ట్రలాలా మూవీంగ్ పిక్చర్స్‌పై ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తుండటం విశేషం. మరోవైపు రాజ్ డీకే డైరెక్షన్‌లో మరో ప్రాజెక్ట్
చేస్తుందని ఇటీవలే ఓ వార్త తెరపైకి వచ్చిందని తెలిసిందే.
Rakht Brahmand టైటిల్‌తో రాబోతున్న వెబ్‌సిరీస్‌కు ఈసారి రాజ్ డీకే నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా.. రహి అనిల్
బర్వే దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది. ఈ
సిరీస్‌లో మీర్జాపూర్ ఫేం అలీ ఫజల్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడని తాజా వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.
ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై సమంత, అలీ ఫజల్ కాంబినేషన్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలువనుందనడంలో ఎలాంటి
సందేహం లేదంటున్నారు సినీ జనాలు. ఈ వెబ్ సిరీస్‌లో ఆదిత్యారాయ్ కపూర్, వామికా గబ్బి ఇతర ప్రధాన పాత్రల్లో
నటిస్తున్నారు. ఈ వెబ్ సిరీస్ పనులు ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ వచ్చే నెలలో ముంబైలో షురూ
కానున్నాయని ఇన్‌సైడ్ టాక్. తాజా టాక్ ప్రకారం ఈ సిరీస్ ఆరు ఎపిసోడ్స్‌గా ఉండబోతుందట. మరింత సమాచారం
తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.





# నేనంత కాన్ఫిడెంట్‌గా లేను

టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ నటించిన స్పై సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది ప్రిషా సింగ్. ఈ భామ ప్రస్తుతం టాలీవుడ్ యాక్టర్ అల్లు శిరీష్ హీరోగా బడ్డీ సినిమాలో ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది ప్రిషా సింగ్. నా పాత్ర పట్ల నేనంత కాన్ఫిడెంట్‌గా లేను. ఎందుకంటే ఆ పాత్రకు భిన్నమైన వ్యక్తిత్వం, ప్రవర్తనా శైలి అవసరం. అందుకోసం చాలా విస్తృతంగా ప్రిపేర్ కావాల్సి వచ్చింది. నా రోల్ కోసం చాలా మంది ఎయిర్‌హోస్టెస్‌ల బాడీ లాంగ్వేజ్‌ను గమనించడం, వారెలా నడుస్తున్నారు. మాట్లాడుతున్నారని గమనించా. డైరెక్టర్ కూడా నా పాత్ర మరింత ఉత్తమంగా రావడానికి కొన్ని రెఫరెన్స్‌లు అందించాడని చెప్పింది ప్రిషా సింగ్. టాలీవుడ్‌లో తనలోని యాక్టింగ్ స్కిల్స్‌ను చూపించే ప్రభావవంతమైన పాత్రల కోసం ఎదురుచూస్తున్నానంది. ఈ భామకు నటనతోపాటు వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టమట. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సఫారీ రైడ్ చేస్తూ చేసిన వైల్డ్ లైఫ్ జర్నీపై ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని స్టిల్స్ కూడా షేర్ చేసింది. నేను వృక్ష, జంతుజాలాన్ని ఆస్వాదించడాన్ని ఆనందిస్తా. నా వరకు ఫొటోగ్రఫీ అంటే కేవలం జంతువులు, వైల్డ్‌లైఫ్ యాక్టివిటీస్‌ను కెమెరాలో బంధించడం మాత్రమే కాదు.. వాటి స్వచ్ఛమైన భావోద్వేగాలను తెలుసుకోవడం. అది నాకు చాలా సంతృప్తిని, మంచి అనుభూతిని అందిస్తుందని చెప్పుకొచ్చింది. వన్యప్రాణి ఫోటోగ్రఫీ కూడా నా యాక్టింగ్ స్కిల్స్‌ను పెంచింది. ఇది కెమెరాను ఉత్తమంగా స్వీకరించడంలో నాకు సహాయపడిందని చెప్పింది.

# ‘ఇంద్ర’ రీరిలీజ్

చిరంజీవి కథానాయకుడిగా బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన ‘ఇంద్ర’ (2002) చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనాల్ని సృష్టించింది. ఆ టైమ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సౌత్ ఇండియన్ మూవీగా రికార్డు క్రియేట్ చేసింది. చిరంజీవి ఉత్తమ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. ఈ సినిమా విడుదలై 22 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆగస్ట్ 22న ‘ఇంద్ర’ చిత్రాన్ని రీరిలీజ్ చేయబోతున్నట్లు నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ప్రకటించింది. వైజయంతీ మూవీస్ సంస్థ గోల్డెన్‌జూబ్లీ ఇయర్‌ని సెలబ్రేట్ చేస్తూ చిరంజీవి జన్మదినం ఆగస్ట్ 22న ఈ చిత్రాన్ని రీరిలీజ్ చేస్తున్నారు. చిరంజీవితో వైజయంతీ మూవీస్ సంస్థ అనేక హిట్ చిత్రాలను రూపొందించింది. వాటిలో ‘ఇంద్ర’ మోస్ట్ మెమరబుల్ మూవీగా నిలిచిపోయింది.





# ఇల్లుని ఇష్యూ చేశారు

గత ఏడాది చెన్నైలోని పోయస్ గార్డెన్ ప్రాంతంలో 150 కోట్లతో విలాసవంతమైన గృహాన్ని నిర్మించుకున్నారు అగ్ర హీరో ధనుష్. ఆ ఏరియాలో ఇల్లు కట్టుకోవాలన్నది తన చిన్ననాటి కల అని అనేక సందర్భాల్లో చెప్పారాయన. అయితే కష్టార్జితంతో ఇల్లు నిర్మించుకోవడాన్ని కూడా వివాదంగా మార్చుతున్నారని ధనుష్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. తన తాజా చిత్రం ‘రాయన్’ ప్రెస్‌మీట్‌లో ఇంటి విషయంపై స్పందించారు. ‘పోయస్‌గార్డెన్‌లో ఇల్లు కట్టుకోవడం ఇంత హాట్ టాపిక్‌గా మారుతుందని అనుకోలేదు. ముందే తెలుసుకొని ఉంటే ఎక్కడో చిన్న అపార్ట్‌మెంట్ తీసుకునేవాడిని. నేను ఇల్లు కొనుక్కోకూడదా? ఒకేచోట ఎప్పుడూ ఉండిపోవాలా? అని ధనుష్ ప్రశ్నించారు. తాను రజనీకాంత్‌కు వీరాభిమానినని, చిన్నతనంలో పోయస్‌గార్డెన్‌లో ఆయన ఇల్లు చూసి ఎప్పటికైనా అలాంటి ఇల్లు కట్టుకోవాలని కలలు కన్నానని, హీరో అయ్యాక ఆ కల నేరవేరిందని ధనుష్ చెప్పారు. ధనుష్ 50వ చిత్రం ‘రాయన్’ ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com